www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 4 మార్చి 2025
5
అన్నమయ్య

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఎంపీ 'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లతో సమన్వయం చేసుకొని రాజంపేట మున్సిపాల్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొందరు కౌన్సిలర్లు తమకు సమావేశానికి సంబంధించిన సమాచారం ఇవ్వలేదని, చేసిన పనులకు బిల్లులు సక్రమంగా ఇవ్వడం లేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. మేడా, ఆకేపాటి కలుగజేసుకొని కౌన్సిలర్లు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కావడం చేత మున్సిపల్ అధికారులు తప్పనిసరిగా వారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అధికారులు కౌన్సిలర్లతో చర్చించి రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి ఎంపీ నిధుల కింద రూ 25 లక్షలు మంజూరు చేయిస్తానని, మార్కెట్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేడ రఘునాథ రెడ్డి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ఈశ్వర్ రెడ్డి, పురపాలక పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొప్పర్తికి మహర్దశ!

ఫేజ్-1 కింద రూ.1,654 కోట్లతో అభివృద్ధి
కడపలో ఐరన్ఓర్, యురేనియం వనరులు పుష్కలం
అన్నమయ్యలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్షరింగ్ ఎకోసిస్టమ్
2026 నాటికి కడప విమానాశ్రయ విస్తరణ పూర్తి
సోషియో ఎకనమిక్ సర్వేలో సర్కారు వెల్లడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కొప్పర్తి పారిశ్రామి కవాడకు మహర్దశ పట్టనుంది. విశాఖపట్నం-చెన్నయ్ పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి పరచడంలో భాగంగా ఫేజ్-1 కింద రూ.1,654 కోట్లతో 2,596 ఎకరాలను అభివృద్ధి పరచనున్నారు. రూ.202 కోట్ల పైప్‌లైన్ మొదలుకుని పలు పరిశ్రమలు ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన సోషియో ఎకనమిక్ సర్వేలో పలు రంగాల వారీగా అంశాలను వెల్లడించింది. కడప జిల్లాలో ఐరన్ఓర్, యురే నియం నిల్వలు పుష్కలముగా ఉన్నాయని, సహజ వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. 2026 జనవరి నాటికి కడప విమానాశ్రయ టర్మినల్ పనులను పూర్తి చేయనున్నట్లు చెబుతోంది. ఇప్పటికే 19 శాతం పనులు పూర్తి చేసినట్లు పేర్కొంది. ఫలితంగా కడప ఎయిర్‌పోర్టు నుంచి వాణిజ్య సర్వీసులను నిర్వహి ంచాలనే ఆలోచనలు ఉన్నాయని స్పష్టం చేసింది. గండికోట పరిసర ప్రదేశంలోని 40 ఎకరాల్లో రూ.2,500 కోట్లతో ఒబెరాయ్ హోటల్స్ రిసార్ట్ వంటి అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొంది. రూ.77.01 కోట్ల కేంద్ర నిధుల సహాయంతో శశి పథకం కింద గండికోట పర్యాటక ప్రాజెక్టును ఆకర్ష ణీయంగా తీర్చిదిద్దుతామని పేర్కొంది. ఇక్కడి నుంచి సీప్లేన్ తదితర కమర్షి యల్ సదుపాయాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపింది. జిల్లాలో రూ.650 కోట్లతో భారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. జిల్లాలోని 464 ఎకరాల విస్తీర్ణం కలిగిన లంకమల, అన్నమయ్య జిల్లాలోని 172 ఎకరాల విస్తీర్ణంలోని వెంకటేశ్వర అభయారణ్య పరిరక్షణకు కృషి చేయనున్నట్లు పేర్కొ ంది. అన్నమయ్య జిల్లాలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్షరింగ్ ఎకో సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొనడం గమనార్హం. వీటితోపాటు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,500 కోట్లతో ఎర్రచందనం పరిరక్షణ కేటాయించగా, అందులోరూ.152 కోట్లు ఖర్చు చేశామని పేర్కొంది. 2024-25 సంవత్సరానికి రూ.822 కోట్లు కేటాయించినట్లు సర్వేలో పేర్కొనడం గమనార్హం. కడప, అన్నమయ్య జిల్లా పరిధిలోని 5,300 స్వేర్ మీటర్ల పరిధిలోని ఎర్రచందనం పరిరక్షణకు కట్టుబడి ఉన్నాయని పేర్కొంది.

చలో విజయవాడను జయప్రదం చేయండి

మదనపల్లె : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక కూలీలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఉపాధి సమస్యలపై ఈ నెల 12వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో ఉపాధి పని ప్రదేశాలు, కొండామారిపల్లి, బోడిమల్లదిన్నె, బెస్తపల్లి, పోతబోలు, ఎనుములవారిపల్లి, చిలకవారిపల్లి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి మహాధర్నా ప్రచార కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయన్నారు. పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి చట్టానికి డబ్బులు తగ్గించారని, ప్రజా పంపిణీకి కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల చేతుల్లో ఉన్న జానెడు భూమి లాక్కుని పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని, చివరకు చనిపోతే పాతి పెట్టడానికి 6 అడుగుల నేల కూడా లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికి రాష్ట్రంలో 60 శాతం మంది వ్యవసాయంపై ఆధాపడి జీవిస్తుంటే, వీరిలో ఎక్కువ శాతం మంది కౌలు రైతులేనని, కౌలు చేసేవారంతా వ్యవసాయ కార్మికులు, పేద రైతులేనని, వీరికి ఎటువంటి చట్టాలు లేవని, ఉన్నా అమలు జరగడం లేదని వివరించారు. వ్యవసాయ రంగంలో నాట్లు నుంచి నూర్పిడి వరకు యంత్రాలు వచ్చాయని, పని చేసుకొని జీవిద్దామన్నా పని దొరకనందున పని లేక పేదలు వందల కి.మీ.లు వలసలు పోతుంటే మరోప్రక్క కూలీలు దొరకడం లేదని సంపన్నులు దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో లక్షల కోట్లు ప్రజల డబ్బును ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు కట్టబెడుతున్న మాట్లాడని న్యాయమూర్తులు కూడా సంక్షేమ పథకాలు, సబ్సిడీలు వల్ల పేదలు సోమరి పోతులుగా మారుతున్నారని, కూలీలు దొరకడం లేదని నిందలు వేస్తున్నారని ఏద్దేవా చేశారు. హక్కుల సాధన కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని, డిమాండ్ల సాధన కోసం 12వ తేదీన విజయవాడలో భారీ ధర్నా జరుగుతోందని, ప్రతి గ్రామం నుండి పేదలు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున తరలి వచ్చి, మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు హరిశర్మ, రఘునాథ్, సుధాకర్, వెంకటరమణ, భూదేవి, భార్గవి, వెంకటమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

చిట్వేలి : జాతీయ ఉపాధి హామీ పథకం సమస్యలపై ఈ నెల 12న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి అన్నారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో కార్యకర్తలతో కలిసి మహాధర్నాకు సంబంధించి కరపత్రాలు విడదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొజ్జ శివయ్య, కె.శివనందు, ఎం.ఆనందయ్య, షేక్ బురాన్, శంకరమ్మ, నారాయణమ్మ, పద్మావతి, దేవి పాల్గొన్నారు.

నరసరావుపేట కోర్టుకు పోసాని తరలింపు

రాజంపేట సబ్ జైలు నుంచి పోసానిని నరసారావుపేటకు తీసుకెళుతున్న పోలీసులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి కేసుల ఉచ్చు బిగుసుకుంటోంది. వైసిపి ప్రభుత్వంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదైన కేసుతో విచారణ అనంతరం ఈ నెల 26వ తేదీన రైల్వేకోడూరు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధిస్తూ రాజంపేట సబ్ జైలుకు తరలించారు. గుండె సంబంధిత వ్యాధితో అస్వస్థతకు గురైనట్లు పోసాని నడిపించిన హైడ్రామాతో రాజంపేట ప్రాంతీయ వైద్యశాలతో పాటు కడపలోని రిమ్స్ వైద్యులు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఎటువంటి అనారోగ్య సమస్య లేదని తేల్చడంతో తిరిగి పోసానిని పోలీసులు రాజంపేట సబ్ జైలుకు తరలించారు. మూడు రోజులుగా రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసానిని పల్నాడు జిల్లా నరసరావుపేటలో నమోదైన క్రైమ్ నెంబర్ 142/2024 కేసు కారణంగా నరసరావుపేట టూ టౌన్ సిఐ రామారావు సోమవారం పీటీ వారెంట్‌తో రాజంపేటకు చేరుకున్నారు. జైలు అధికారుల అనుమతితో వైద్య పరీక్షల అనంతరం పోసానిని తీసుకుని నరసరావుపేట కోర్టుకు హాజరు పరిచేందుకు తరలించారు. ఆయనపై బిఎన్ఎస్ యాక్టు 153, 504, 67 సెక్షన్ల కింద నరసరావుపేటలో కేసులు నమోదయ్యాయి. పోసానిపై కేవలం నరసారావుపేటలో మాత్రమే కాక బాపట్ల, యాదమరి, పుత్తూరు, పాలకొండ, విజయవాడ, పాతపట్నం, రాజంపేట, రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లా, విశాఖపట్నం, అనంతపురం, పల్నాడు, కడప తదితర ప్రాంతాలలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 17 కేసులు నమోదయ్యాయి. ఈ కేసులు 30కి పైగా చేరుకునే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. నరసారావుపేటలో కోర్టు విచారణ అనంతరం పోసానిని రిమాండ్ నిమిత్తం నరసారావుపేటలో ఉంచుతారా లేదా తిరిగి రాజంపేట సబ్ జైలుకు తరలిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. పోసాని అరెస్టుతో ఒక్కసారిగా వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఓవైపు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ఎస్టేట్ వ్యవహారం, పోసాని రాజంపేట సబ్ జైలుకు తరలిరావడంతో అన్నమయ్య జిల్లా వైసిపి శ్రేణులలో తీవ్ర అలజడి నెలకొందని చెప్పుకోవచ్చు.

ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు : కలెక్టర్

అర్జీదారులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 228 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలని పేర్కొన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఎ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఒ మధుసూదనరావు, ఎస్‌డిసి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అదనపులోడు క్రమబద్ధీకరణకు రాయితీ

ప్రజాశక్తి - రాయచోటి

మాట్లాడుతున్న యుగంధర్

రాయచోటి డివిజన్ పరిధిలోని విద్యుత్ గృహ వినియోగదారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారు ఇచ్చిన అవకాశాన్ని రాయచోటి డివిజన్ పరిధిలోని విద్యుత్ గృహ వినియోగదారులు వినియోగించుకోవాలని ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.యుగంధర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అదనపు లోడ్‌కు 50 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఈ నెల 1 నుంచి 30 వరకు సర్వీస్ నెంబరు, ఆధార్ కార్డు తీసుకొచ్చి రాయితీని పొందాలని పేర్కొన్నారు. వినియోగదారులు వెంటనే మీగృహ వినియోగానికి ఉన్న అడిషనల్ లోడ్‌ను క్రమబద్ధీకరించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అవకాశం చాలా అరుదుగా వస్తుందని, ఈ 50 శాతం రాయితీని ఉపయోగించుకొని, ఇంటికి అడిషనల్ లోడ్‌ను వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-రాయచోటి

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లెకు చెందిన ఈశ్వరయ్యకు సిఎం సహాయ నిధి రూ. 83, 825 లక్షలు మంజూరైంది. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుడికి మౌర్యారెడ్డి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి, ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చెప్పారు.

మాట్లాడుతున్న మేనేజర్ కోటేశ్వరరావు

ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లి సిటియం రోడ్డులోని ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోసియల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్‌లను సోమవారం అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ టి.కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ బ్యాంక్ వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా రంగంలో కూడా ముందుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తమ సంస్థ ఆదేశాల ప్రకారం పట్టణంలోని బాపూజీ హై స్కూల్, బాలాజీ నగర్ ఎంపియుపి ప్రభుత్వ పాఠశాల, కొత్తిండ్లు ఎంపియుపి స్కూల్, బసినికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వలసపల్లి ఎంపియుపి పాఠశాలలకు రూ.1.50 లక్షలతో కంప్యూటర్‌లను అందించామని పేర్కొన్నారు. అనంతరం ఎంఇఒ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవరమైన అన్ని సౌకర్యాలు క్షల్పిస్తున్న వీటిని ఉపయోగించుకుని బాగా చదివి ఉన్నత సుఖరాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎ.శివకృష్ణ, సిబ్బంది కృష్ణప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణహాని ఉంది..రక్షణ కల్పించండి సారూ..!

- ఎస్‌పికి బాధితురాలి వినతి

ప్రజాశక్తి -రాయచోటి : న్యాయవాది హస్తవరం సుదర్శన్‌రెడ్డి, ఆయన సోదరుడు అస్తవరం అనిల్ కుమార్‌రెడ్డి తమకు ప్రాణహని ఉందని రక్షణ కల్పించాలని మేకల సౌజన్య సోమవారం ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజంపేట మండలం గుండ్లూరు పంచాయతీ శంకరాపురం ఎస్‌సి కాలనీలో తాను భర్తతో కలిసి నివాసముంటున్నానని తెలిపారు. తన భర్తకు వినకిడీతోపాటు మాటలు రావని పేర్కొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని తమను సుదర్శన్‌రెడ్డి, ఆయన సోదరుడు ఇబ్బందులుకు గురిచేస్తున్నారని తెలిపారు. పైగా ఈటమార్పురం వెంకటసుబ్బమ్మ, కుమారుడు టంగుటూరు నరసింహులుపై అక్రమ కేసులు బనాయించడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వద్ద తన కుమారుడు కూలీ పనిచేస్తున్నాడని, కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తన భర్తను, కుమారుడిని కొట్టడమేగాక కులం పేరుతో దూషించి అక్రమ కేసులు బనాయిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవలే వారి మనుషులు మద్యం సేవించి తమ మీదకు వచ్చి దాడి చేసి నానా దుర్భాషలాడారని వాపోయయారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

ఎస్‌పి కార్యాలయ వద్ద బాధితురాలు సౌజన్య

కరపత్రాలు పంపిణీ చేస్తున్న రైతు సంఘం నాయకులు

అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, అన్నదాతల సమస్యల పరిష్కరించాలని మార్చి 10న అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గోళ్లపల్లి, కోటావూరు పంచాయతీలలో రైతులకు ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతుల ఖాతాలలో వేయాలన్నారు. టమోటా, వేరుశనగ, కంది, ఉలవలు, జొన్న, మొక్కజొన్న వంటి అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. మార్కెట్లో వ్యాపారుల మోసాలను అరికట్టాలన్నారు. ముదివేడు రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీ తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మామిడి, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు ప్రభుత్వ మద్దతుతో గిట్టుబాటు ధరలు అమలు చేయాలి, మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామాలలో ఉన్న భూమి సంబంధమైన రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. పేదరైతుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ, బంజరు భూములకు రైతులకు పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య, ఫించ ప్రాజెక్టులను నిర్మించాలన్నారు. పంట కాలువలు పూర్తి చేయాలని, పాల రైతులకు లీటరుకు రూ.10 అదనంగా బోనస్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాయచోటిలో తలపెట్టిన మహాధర్నాకు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పోసాని బెయిల్ పిటిషన్ విచారణ 5కు వాయిదా

ప్రజాశక్తి - కడప

సినీ నటుడు, వైసిపి నాయకులు పోసాని కృష్ణ మురళీ బెయిల్ పిటిషన్‌పై విచారణను కడప కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. పోసానిని 5 రోజులు కస్టడీకి కోరుతూ కడప పోలీసులు కోర్టులో పిటిషన్ వేశారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు కస్టడీ పిటిషన్‌ను వేశారు. పోసానికి బెయిల్ కోరుతూ ఆయన తరపున న్యాయవాదులు పిటిషన్ వేశారు. రైల్వేకోడూరు మేజిస్ట్రేట్ సెలవులో ఉన్నందున కడప కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌పై విచారణను కడప కోర్టు బుధవారానికి వాయిదా వేసింది. పోసానిని కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు వేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 5కు కోర్టు వాయిదా వేసింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై కూడా విచారణ 5కు వాయిదా వేసింది. రాజంపేట సబ్ జైలు నుంచి పీటీ వారెంట్‌పై పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసుస్టేషన్‌కు పోసానిని తరలించారు.

జిల్లా కేంద్రం ఆకాంక్షను నెరవేర్చండి

- అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించి మదనపల్లె ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో గళం వినిపించారు. పట్టణంలో గడిచిన 25 ఏళ్లుగా పెండింగులో వున్న ఆటో నగర్‌ను పూర్తి చేయాలని కోరారు. ఆటో నగర్ విషయంలో ఏపిఐఐసి డిపార్ట్మెంటుకు ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఆటోనగర్‌లో నెలకొన్న భూ సేకరణ కోర్టు కేసును పరిష్కారం చేయాలన్నారు. మదనపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఇది నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమని పేర్కొన్నారు. 1860 నుండే మదనపల్లి పరిపాలన రాజధానిగా గుర్తింవు పొందిందని గుర్తు చేశారు. నేడు మదనపల్లి పట్టణంలో రెండు లక్షలకు పైగా జనాభా కలిగి ఉందని, ఈ నేపథ్యంలో రోడ్ల విస్తరణ అవసరం చాలా ఉన్నందున ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మదనపల్లి నుండి రామసముద్రం, నిమ్మనపల్లి, మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. మదనపల్లి పరిసర ప్రాంతాల్లో గల డికెటి భూములు పరిరక్షణకు ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. మదనపల్లికి ఇరువైపులా కరా?టక రాజధాని బెంగుళూరు, తమిళనాడు రాజధాని చెన్నై ఉందని ఈ నేపథ్యంలో మదనపల్లిలో వంద ఎకరాల్లో ఐటి కారిడార్ అభివ ృద్ధి చేసే దిశగా మంత్రి ద ృష్టి సారించాలని కోరారు. నియోజకవర్గం అభివ ృద్ధికి అధిక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

పరీక్ష కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి



సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ పట్టణంలోని జ్ఞానాంబిక, నారాయణ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలు ఒకే బిల్డింగ్ నిర్వహిస్తురన్నారు. నిబంధనలకు విరుద్దంగా ఆర్ఐఒ రెండింటికి ఒకే చోట పబ్లిక్ పరీక్ష సెంటర్లు ఇచ్చారని విమర్శించారు. ఇంటర్ బోర్డు అధికారులు జ్ఞానాంబిక జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం ఆర్‌టిసి బస్టాండ్ దగ్గరని విద్యార్థులకు ఇచ్చిన హాల్ టికెట్‌లో పొందుపరిచారని, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాత్రం జ్ఞానాంబిక జూనియర్ కళాశాల యాజమాన్యంతో కలిసి ప్రశాంత్ నగర్‌లో నారాయణ, జ్ఞానాంబిక జూనియర్ కళాశాల, నారాయణ స్కూల్ మూడు విద్యా సంస్థల కలిపి ఒకే బిల్డింగ్‌లో ఉన్న రెండు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం అనేది ప్రభుత్వ నిర్బంధనలను పూర్తి భిన్నంగా వ్యవహరించి నిభందనలు అతిక్రమించారన్నారు. భారతి జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పార్కింగ్ లేదన్నారు. ఆ కాంప్లెక్స్‌లో అనేకమంది వ్యాపారాలు చేసుకుంటూ జిరాక్స్ షాపులు, నోటరీ ఇతర అనేక వ్యవహారాలను యధావిధిగా నిర్వహిస్తున్నారన్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ నిభందనలు అమలు చేయడం లేదన్నారు. వెంకట్ రెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాలలో తరగతి గదిలో సరైన వెలుతురు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలోనూ, ఆర్ఐఒ తూతూ మంత్రంగా తనిఖీలు చేసి ఉన్నది లేనట్లుగా చెప్పి, సానుకూలంగా ఆ కళాశాలకు పరీక్ష కేంద్రాలకు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. సమస్యలన్నింటినీ రెవెన్యూ, ఇతర అధికారుల సిబ్బందితో కలిసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆఫ్రిద్, జిల్లా కమిటీ సభ్యుడు జయబాబు, సమీర్, ప్రేమ్, సుల్తాన్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దాతలు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

పట్టణానికి చెందిన జగ్రిపోతుల వెంకటరమణ జ్ఞాపకార్థం ఆయన మిత్రుడు బిర్యానీ సెంటర్ అధినేత షంషేర్ టోల్గేట్ వద్ద పేదలకు సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షంషేర్ మాట్లాడుతూ తన మిత్రుడు 15 ఏళ్ల కిందట మృతిచెందారని, అప్పటి నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా తనకు అత్యంత ప్రీతీ పాత్రుడుగా బాల్య దశ నుంచి ఉన్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాదాపు 500 మందికిపైగా బిర్యానీని అభిమానంతో అందజేసి స్నేహాన్ని గుర్తు చేసుకున్నామనేఇ పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి- రామాపురం

నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిలేవుల రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాల్మీకిపురంలో సోమవారం తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వాల్మీకిపురం ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకోవడంతో ఆయన ఆదేశాల మేరకు బోరు వేయించామన్నారు. 3 ఇంచులు నీరు పడడం సంతోషంగా ఉన్నారు ఈ నీటితో వాల్మీపురం ప్రజలేగాక చుట్టుపక్కల వీధుల వారు ఉపయోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, నల్లగుట్టపల్లె మాజీ ఎంపిటిసి ఎం.రవి కుమార్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు చెన్నూరు బాబు దామోదర్ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భానును సన్మానిస్తున్న ఆటోనగర్ అసోసియేషన్ సభ్యులు

ఆటోనగర్ అసోసియేషన్ సభ్యుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రైల్వేకోడూరు ఆటోనగర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ సభ్యుడైన పాలెం భానును కోడూరు పట్టణంలోని లూథరన్ చర్చిలో చైర్మన్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆటోనగర్ అధ్యక్షులు మెదురు లోకనాదం మాట్లాడుతూ చర్చి కార్యక్రమాలలో విజయవంతంగా సంఘ సేవ కార్యక్రమాలు మరెన్నో పాలెం భాను చేపట్టాలని కోరారు. ఆటోనగర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు కె.జి. ప్రసాద్, మెహబూబ్ బాష, ఎస్‌విఎస్ మణి, గంగాధర్, విఎల్ షేట్, పి. జైకృష్ణ, కె.హరి, చర్చి చైర్మన్ పాలెం భానును పూలమాలలతో సన్మానించారు.

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీలు

ప్రజాశక్తి-కలికిరి

మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నమని ఎంపిడిఒ భానుమూర్తిరావు తెలిపారు. 13వ తేదీ వరకు సామాజిక తనిఖీ ఉంటుందన్నారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకూ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఈ తనిఖీ ఉంటుందన్నారు. 3 నుంచి 5వ తేదీ వరకు పారపట్ల, పల్లవోలు, 3 నుంచి 6వ తేదీ వరకు పత్తేగడ, టి.సంద్రవారిపల్లి, 7, 8వ తేదీలలో గుట్టపాలెం, చీకటిపల్లి, గుండ్లూరు, 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మర్రికుంటపల్లి, 9, 10వ తేదీలలో మహల్, 9 నుంచి 11వ తేదీ వరకు మేడికుర్తి, 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కలికిరిలో, 11, 12వ తేదీలలో మునోళ్ళపల్లి, 12 13వ తేదీ మొరంకిందపల్లి, అద్దవారిపల్లి, సచివాలయాలలో తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కూలీలు హాజరై నిష్పక్షపాతంగా ఆడిట్ సహకరించాలని కోరారు.

బి.కొత్తకోట ఎంపిడిఒగా దిలీప్ కుమార్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎంపిడిఒగా ఆర్.దిలీప్ కుమార్ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శంకరయ్య ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో తంబళ్లపల్లె ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్‌ను ఎంపిడిఒగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎంపిడిఒకు వైస్ ఎంపిపి ఖాదర్ వలీ, వైసిపి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు రెడ్డిహరి, ఎంఇఒలు ఆర్.రెడ్డి శేఖర్, డి.భీమేశ్వరాచారి, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది వుబెదుల్లా, నరసింహులు, ఆదినారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

వినికిడిపై అవగాహన అవసరం : కలెక్టర్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తిం రాయచోటి

వినికిడిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా 'పిల్లల చెవి ఇన్ఫెక్షన్‌ను ఎలా నయం చేసుకోవచ్చు' అనే విషయంపై పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 03న ప్రపంచ వినికిడి దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రజలందరిలో వినికిడి పై అవగాహన కల్పించేందుకు ముఖ్యంగా చిన్నపిల్లలలో వచ్చే ఇన్ఫెక్షన్ల గురించి తెలియజేసేందుకు వినికిడి దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలలో వచ్చే చెవి ఇన్ఫెక్షన్‌ను తల్లిదండ్రులు ప్రత్యేకంగా గమనించాలని, ఇఎన్‌టి వైద్యుడిని మాత్రమే సంప్రదించాలన్నారు. సొంత వైద్యం చేయరాదని, ఆకుపసర లేదా నాటు వైద్యం సలహాలు పాటించరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ, ఆ శాఖ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ, ఆపై తరగతులు చదువుతున్న ఆరుగురు విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. 'జాతీయ దివ్యాంగుల ఆర్థిక, అభివృద్ధి పథకం' ద్వారా టెంట్ హౌస్ వ్యాపారంతో స్వయం ఉపాధి పొందేందుకు షేక్ జిలానీ అను విభిన్న ప్రతిభావంతుడుకు మంజూరు చేసిన రూ.5 లక్షల రుణం చెక్కును కూడా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల విద్యాభివృద్ధి, స్వయం ఉపాధి, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి. కృష్ణకిషోర్, సిబ్బంది, లబ్ధిదారుల తల్లిదండ్రులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వేగవంతంగా ప్రభుత్వ భూముల సర్వే

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో జరుగుతున్న ప్రభుత్వ భూముల గుర్తింపుకు చేపట్టిన సర్వే పనులు పట్టణంలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ బృందాలు చేపట్టిన భూముల రీసర్వే సోమవారం కూడా కొనసాగింది. గత ప్రభుత్వంలో కొందరు అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, వాటిని ఫ్లాట్లు వేసి వాటిని అమ్మి రూ.కోట్లు సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు ఉండడంతో అప్పటి అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే నిర్వహించి, సుమారు 600 ఎకరాలకు పైగా ప్రభుత్వ స్థలాలు అక్రమంగా చేతులు మారినట్లు నివేదికలు సిద్ధం చేశారు. ఆ వెంటనే సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో రీసర్వే నివేదికను పక్కన పెట్టడంతో పరిస్థితి సద్దుమణిగిందని భావించిన రియల్టర్లు మరింత జోరుగా వ్యాపారాలు సాగించారు. అక్రమార్కులు ఊహించని విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాల్లో గెలుపొంది, ప్రభుత్వం ఏర్పడింది. అనంతరం పీలేరుపై పట్టు బిగించాలని స్థానిక శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వ స్థలాల దురాక్రమణలు, అక్రమ నిర్మాణాల విషయంలో మరింత లోతుగా విచారణలు చేపట్టాలని అసెంబ్లీలో సైతం తన వాణిని వినిపించారు. అందుకు స్పందించిన రాష్ట్ర అధికారులు పీలేరులో జరిగిన అవినీతిని వెలుగులోకి తేవాలని జిల్లా కలెక్టరు సూచించారని తెలిసింది. మరోసారి పీలేరు, చుట్టుపక్కల గ్రామాలైన బోడుమల్లువారిపల్లి, గూడరేవుపల్లి, ఎర్రగుంటపల్లి, దొడ్డిపల్లి, ముడుపులవేముల రెవెన్యూ గ్రామాల్లో నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాల రెవెన్యూ అధికారులతో ఆరు బ ృందాలను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో రీ సర్వే నిర్వహించి నివేదికలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో రంగంలోకి దిగిన ఆరు బ ృందాలు తొలిరోజు 4 ఎకరాలలో వాస్తవాలను అందజేశారు. తిరిగి రెండవ రోజు సోమవారం రంగంలోకి దిగిన బృందాలు సుమారు 100 ఎకరాలకుపైగా పరిశీల చేశారని, మరింతలోతుగా వాటిని పరిశీలించి తమకు కేటాయించిన పనిని పారదర్శకంగా నిర్వర్తించేందుకు కృషి చేస్తున్నట్లు గోడరేవుపల్లి టీంలోని డిప్యూటీ తహశీల్దారు నారాయణ రెడ్డి తెలిపారు. అవినీతికి పాల్పడిన అధికారులలో టెన్షన్ మొదలవటమే కాకుండా అక్రమంగా ప్రభుత్వ భూములు అమ్ముకుని కోట్లు గడించిన వివిధ పార్టీల నాయకులకు కూడా కలెక్టర్ ముచ్చమటలు పట్టిస్తుండటంతో పీలేరులో ఏమి జరుగబోతోందోఅని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

గూడరేవుపల్లిలో సర్వే చేస్తున్న రెవెన్యూ బృందం

శ్మశాన వాటిలో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

శ్మశానవాటికకు దారి చూపించరూ...!

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బడికాయలపల్లెలో ఎస్‌సి కులాలుగా 150 కుటుంబాలుగా కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు 513 సర్వే నెంబర్‌లో 0.32 సెంట్లు పట్టా ఇచ్చి భూమిని కేటాయించారని గ్రామస్తులు తెలిపారు. పట్టా ఇచ్చారు కానీ, దానికి దారి కేటాయించడం మరిచిపోయారన్నారు. చుట్టుప్రక్కల ఉన్న భూస్వాములు ఈ శ్మశానభూమిని ఆక్రమించు కుంటున్నారన్నారు. ఈ విషయంపై మండల తహశీల్దార్‌కు పలుమార్లు విన్నవించుకున్న ఎస్సీ, ఎస్టీ, విసిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ గత సంవత్సర కాలం నుండి నిర్వహించడం లేదనీ, ఒకవేళ తాము వారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించడం లేదనీ, మా శ్మశానవాటికలోని కూర్చొని పలుసమస్యలపై చర్చించి ఇవే కాకుండా మా ఎస్సీ, ఎస్టీ సమస్యలు మండలంలో చాలావున్నాయనీ, అందుకే ప్రతి నెల ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ క్రమం తప్పకుండ జరపాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. బడికాయలపల్లి శ్మశానవాటిక గురించి పలుమార్లు 10 సంవత్సరాల నుండి పైఅధికారులుకు తెలియజేస్తున్నాము, కాని ఏ ఒక్క అధికారి మాకు న్యాయం చేయలేదని వాపోయారు.మేము చనిపోతే దహనం చేసుకోవడానికి స్వేచ్చ కూడా లేకుండా పోతుంది, తాము కూలీపనులు చేసుకొని జీవనం సాగిస్తాం కాని తాము చనిపోతే వేసుకోవడానికి కేటాయించిన శ్మశానంకు దారి కేటాయించి మాకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. 2017లో అప్పటి తహశీల్దార్ బలరాముడి స్మశానవాటికకు స్థలం కేటాయించారని దారి ఇవ్వలేదన్నారు. అప్పటి నుండి అనేకమార్లు ఈ సమస్యపై అధికారులకు వినతిపత్రాలు అందించినా న్యాయం జరుగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మాదిగ కులానికి చెందిన పెద్దమనుషులు జీలకర్ర నరసింహులు, వెంకటప్ప, ఎం.రెడ్డెప్ప, పి.నరసింహులు, కుక్కల శంకర, పలక గంగప్ప, ఎపిఎస్ జెఎసి జిల్లా అధ్యక్షులు గంగరాజు పాల్గొన్నారు.

సారా రహిత గ్రామాలే లక్ష్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సారా రహిత గ్రామాలే లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ తెలిపారు. మదనపల్లె మండలం, నారమాకులపల్లె తండాలో సోమవారం ఎక్సైజ్ సిఐ భీమలింగం ఆధ్వర్యంలో నవోదయం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన్ మాట్లాడుతూ సారా రహిత గ్రామాలే లక్ష్యంగా ప్రజలు సహకరించాలనికోరారు. నాటు సారా తయారి, విక్రయాలు చట్ట రీత్యా నేరం కాబట్టి ప్రజలు దానికి దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో రానించాలని ఆకాంక్షించారు. పిల్లలను విద్య వైపు నడిపించాలని తెలిపారు. సమ సమాజ నిర్మాణంలో తండా వాసులు భాగస్వాములు కావాలన్నారు. ఇక నుంచి ఏ గ్రామంలోను నాటు సారా తయారీ, క్రయ, విక్రయాలు జరపకూడదన్నారు. ఒక్క నాటుసారా కేసు కూడా నమోదు కాకుండా మసలుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనంజయులు,ఎక్సైజ్ చిట్టిబాబు, సిఐ, ఎస్ఐలు హాజరై మేము నాటు సారా జోలికి వెళ్లమని ప్రజలతో ప్రమాణం చేయించారు.

ఘనంగా జయచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ములకలచెరువు

తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులతో పాటు కోటం నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయచంద్రరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జయచంద్రారెడ్డి స్వగృహం నుంచి స్థానిక మూడు రోడ్లు కూడలి వరకు నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన 50 కిలోల భారీ కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం అక్కడి నుంచి కేజీఎన్ కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ కేక్ కోసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోనీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక నాయకుడు జయచంద్రారెడ్డి అన్నారు. పార్టీలు విభేదాలు లేకుండా నాయకులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. అనంతరం కురబలకోటలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త గిరిధర్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సీట్ మల్లికార్జున నాయుడు, మండల కన్వీనర్లు రెడ్డప్పరెడ్డి, వైజే సురేంద్ర, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జిల్లా కార్యదర్శి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి రమణ, సర్పంచ్ జనార్దన్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, జయ చంద్రారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జయచంద్రారెడ్డి

విజేతలను అభినందిస్తున్న చౌప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత

సత్తా చాటిన 'అన్నమాచార్య' ఫార్మసీ విద్యార్థులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు కబడ్డీ, పరుగు పందెంలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటుకున్నారు. బి ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న డి.అక్బర్‌వలి, టి.వినోద్ కుమార్, వై.సాయి మేఘనాథ్‌రెడ్డి, డి.గణేష్, ఎస్.హాస్ నాయిన్, ఎం.మహేష్‌బాబు, జి.వెంకట పవన్, డి.తరుణ్ బృందం ఇటీవల చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామసూటికల్స్ గుంటూరు జిల్లా వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. ఫార్మా డి తృతీయ సంవత్సరం చదువుతున్న డి.గణేష్ పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు. సోమవారం ఫార్మసీ కళాశాలలో అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ చౌప్పా ఎల్లారెడ్డి, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి ఎం.మధు, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.హంజా బేగ్ విజేతలైన విద్యార్థులను అభినందించి ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బోయినపల్లిలోని ఎస్‌జెఎస్‌ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఎటువంటి ఆటంకం లేకుండా చదువు కొనసాగించాలనే ఉద్దేశంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత అద్దాలను అందజేసినట్లు తెలిపారు. ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం పట్ల బాలబాలికలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంటి వైద్యులు చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

హుండీ లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు

హుండీ ఆదాయం రూ.1.69 లక్షలు

ప్రజాశక్తి - రామసముద్రం

మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతీ బల్లసముద్రం సమీపంలో వెలసిన శ్రీవాళీశ్వరస్వామి కొండపై శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం రూ.1.69 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ రమణ తెలిపారు. సోమవారం ఆలయ కమిటీ, అర్చకుల సమక్షంలో హుండీ ఆదాయం లెక్కించారు. స్వామివారి హుండీలో రూ.1,61,038 భక్తులు కానుకలు వేసినట్లు తెలిపారు. కొండపై వెలసివున్న శ్రీ అంతర గంగమ్మ ఆలయం వద్దనున్న హుండీలో రూ.8,280 భక్తులు కానుకలు వేసినట్లు తెలిపారు. దేవాలయ గ్రూప్ అకౌంటెంట్ బాల, కమిటీ సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై ఊరేగిన భోళాశంకరుడు

ప్రజాశక్తి-కలకడ

భోళాశంకరుడు ఆశ్వ వాహనంపై ఊరేగినట్లు ఆలయ ధర్మకర్త రవీందర్ శర్మ తెలిపారు. మండలంలోని దేవళంపేటలో వెలిసిన శ్రీకామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో గత కొద్దిరోజులు జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏకిలా నాయుడులు తమకు కేటాయించిన వాహనం అశ్వ వాహనంను రంగురంగుల విద్యుత్ దీపాలు పూలమాలలతో అలంకరించి దేవళంపేట, కలగడ, ఎర్రయ్యగారిపల్లి తదితర గ్రామాలలో ఊరేగించారని తెలిపారు. ఈ ఊరేగింపులో బళ్లారి డబ్బులు, కోలాటాలు, గిరికి డాన్స్, పిల్లన గ్రోవిలు, తదితర వాయిద్యాల మధ్య ఊరేగింపును ఘనంగా నిర్వహిం చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలయ్యగారిపల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు, ఆలయ అర్చకులు విజయసారథి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో జాతీయ పశువ్యాధి నివారణ పథకం గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఎడి సుమిత్ర తెలిపారు. సోమవారం కోటకొండ, మద్యరాల పల్లె, దేవర బురుజు, గ్రామాలలో ఎల్ఎస్ఎ కిరణ్, కె.వి.ఒ.హేమపతిరెడ్డి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. బ్లూ సోలోసిస్ టీకాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు జరుగుతుందన్నారు. పాడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రమైన కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతుండడంతో ఎస్ఐ రామాంజనేయులు పరిశీలించారు. పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ విధించినట్లు పరీక్షకు రానివారు ఎవరైనా అక్కడ జరిగిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పరీక్షలు చాలా సజావుగా జరుగుతున్నట్లు తెలియజేశారు. అనంతరం పరీక్ష కేంద్రం వద్దన్న మహిళా పోలీసులకు తగు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ పుష్ప కుమారి మాట్లాడుతూ ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 332 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా ముగ్గురు గైర్హాజర్ కాగా 329 మంది హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్మెంట్ అధికారి భాస్కర్‌రెడ్డి, క్లర్క్ గోపాల్, పోలీసు సిబ్బంది కమల్, హోంగార్డు నాగిరెడ్డి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో సోమవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రామాంజనేయ ప్రసాద్, ఇఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పరీక్షలో నిర్వహించారు. 123 మంది విద్యార్థులకు గాను 122 మంది విద్యార్థులు హాజరై, ఒక విద్యార్థి గైరహాజరైనట్లు తెలియజేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాధాకృష్ణ బృందం పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎస్ఐ లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బాదోబస్తూ, కోసువారిపల్లి పిహెచ్‌సి డాక్టర్ అనుపమ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.



పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ రామాంజనేయులు

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-III-ADDL-DISTRICT JUDGE R.R.DISTRICT AT :: L.B.NAGAR.
M.V.O.P. No. 180 of 2024

Between:
Smt. Anamala Bagyamma & Others ...Petitioner
AND
Mr. Sunkara Vikram & Others ...Respondent

To,
1. Mr. Sunkara Vikram, S/o. Sunkara Chalapathi, Aged about: 40, occupation: Driver, R/o.H.No.13-94, 2nd Road, Kondamarivaripalle, Madanapalli Mandal, Annamayya District. A.P. State-517325.
2. Smt. Sunkara Ragalatha, W/o. Sunkara Chalapathi, Aged about 60, Occupation: Business R/o. H.No. 13-94, 2nd Road, Kondamarivaripalle, Madanapalli Mandal, Annamayya District, A.P. State- 517325.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (RESPONDENTS. No. 1 & 2) for compensation for Rs.25,00,000/- and the same is posted for you appearance on 18-03-2025.

You are advised to appear on 18-03-2025 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
T.VENKANNA
Advocate
Counsel for Petitioner
H.No.1-92/1/B, Ayyappa Colony, Road.No.3, Thatti Annaram, Nagole X Road, Hyderabad - 68.
Mob: 9000733477.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- III-ADDL-DISTRICT JUDGE R.R.DISTRICT AT :: L.B.NAGAR.
M.V.O.P. No. 181 of 2024

Between:
Smt. Gandlapalli @ Gundlapalle @ Kanama Malleswari & Others ...Petitioner
AND
Mr. Sunkara Vikram & Others ...Respondent

To,
1. Mr. Sunkara Vikram, S/o. Sunkara Chalapathi, Aged about: 40, occupation: Driver, R/o.H.No. 13-94, 2nd Road, Kondamarivaripalle, Madanapalli Mandal, Annamayya District. A.P. State-517325.
2. Smt. Sunkara Ragalatha, W/o. Sunkara Chalapathi, Aged about 60, Occupation: Business R/o. H.No. 13-94, 2nd Raod, Kondamarivaripalle, Madanapalli Mandal, Annamayya District, A.P. State-517325.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (RESPONDENTS. No. 1 & 2) for compensation for Rs.30,00,000/- and the same is posted for you appearance on 18-03-2025.

You are advised to appear on 18-03-2025 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
T.VENKANNA
Advocate
Counsel for Petitioner
H.No.1-92/1/B, Ayyappa colony, Road.No.3, Thatti Annaram, Nagole X Road, Hyderabad - 68.
Mob: 9000733477.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-III-ADDL-DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR.
M.V.O.P. No. 182 of 2024

Between:
Smt. Thurpenti @ Thoorpu Ratnamma & Anothers ...Petitioner
AND
Mr. Sunkara Vikram & Others ...Respondent

To.
1. Mr. Sunkara Vikram, S/o. Sunkara Chalapathi, Aged about: 40, occupation: Driver, R/o.H.No.13-94, 2nd Road, Kondamarivaripalle, Madanapalli Mandal, Annamayya District. A.P. State-517325.
2. Smt. Sunkara Ragalatha, W/o. Sunkara Chalapathi, Aged about 60, Occupation: Business R/o. H.No. 13-94, 2nd Raod, Kondamarivaripalle, Madanapalli Mandal, Annamayya District, A.P. State-517325.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (RESPONDENTS. No. 1 & 2) for compensation for Rs.25,00,000/- and the same is posted for you appearance on 18-03-2025.

You are advised to appear on 18-03-2025 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
T.VENKANNAD
Advocate
Counsel for Petitioner
#H.No.1-92/1/B, Ayyappa colony, Road.No.3, Thatti Annaram, Nagole X Road, Hyderabad - 68.
Mob: 9000733477.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : LAKKIREDDIPALLI
I.A.No. 421 /2024
O.S.No. 41 /2020

1. Bale Ramanjaneyulu, S/o Venkatramana (D1), Gollapalli, H/o Dappepalli, Lakkireddypalli (M), Kadapa (D).
2. Yarragorla Venkateswaramma, W/o Chinna Reddappa and D/o Bale Venkataramana, Balevari palli H/oPeddamandem (M), Chittor (D).
3. Vemula Obulamma, W/o Sivasankara,and Bale Venkataramana, Saraswa thi Nagar Galiveedu roa d, Rayachoty town and Mandal. Kadapa district.
...Petitioners/Plaintiffs
Vs
R2. Bale surendraprasad S/o Bale Venkatramana, Gollapalli, H/o Dappepalli (v), LR Palli (m), Kadapa (D), Now residing at by the side of Door No. 53/189-30, Saraswathi Nagar, Galiveedu Road, Rayachoty Town, Annamayya District..
...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO.2.

Please take notice that the above petition filed against you for passing.final decree of the Petition property. The said petition I.A.No. 421/2024 is posted for your appearance on 26-03-2025 at 10-30 AM. On that day you should appear before the Hon'ble court and file your objections if any, if you did not appear on that day, the above petition will decide in your absence as set exparte.

V.BALAJI REDDY, B.A., B.L.
Advocate for Plaintiff.
Lakkireddipalli
Cell No. 9849389451.